## కలెక్టరేట్‌లో అంబలి, చలివేంద్రం ప్రారంభం



అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, ఏప్రిల్ 26 : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి, చలివేంద్రాన్ని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ చందర్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఇమ్యూనైజేషన్ పూర్తి చేయాలి



బోర్లం క్యాంపులో ఇమ్యూనైజేషన్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 26 : మండలంలోని బోర్లం, బోర్లం క్యాంపులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య, కమ్యూనిటీ హెల్త్ అధికారి దయానంద్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో కొనసాగుతున్న ఇమ్యూనైజషన్ ప్రక్రియ గురించి ఆరా తీశారు. వందశాతం ఇమ్యూనైజేషన్ పూర్తి చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో గర్భిణులు, బాలింతల సంఖ్య తెలుసుకొని వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఏఎన్ఎంలు అనురాధ, యశోద, ఆశ కార్యకర్త పద్మ, తదితరులు ఉన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



మెల్లకుంటతండాలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి రూరల్(నాగిరెడ్డిపేట్), ఏప్రిల్ 25 : మండలంలోని మెల్లకుంట తండాలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గంగారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్నల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి మెల్లకుంటతండాలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితారెడ్డి, స్థానిక నాయకులు, రైతులు, తండావాసులు పాల్గొన్నారు.

## భూ భారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం

లింగంపేట, ఏప్రిల్ 26 : భూ భారతి కార్యక్రమంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి వెల్లడించారు. లింగంపేట మండలం కంచుమహల్, కొండాపూర్ గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కంచుమహల్ గ్రామంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని, పరిష్కారానికి నోచుకోని రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించి పత్రాలు జత పరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులు గ్రామాల్లో విచారణ చేపట్టి నోటీసులు అందించనున్నట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సదస్సుల్లో రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. సమావేశంలో ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ సురేశ్, నాయబ్ తహసీల్దార్ రాందాస్, గిర్దావర్ కిరణ్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధిపులు.. ఇద్దరిపై కేసు నమోదు

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 26 : వరకట్నం వేధింపులపై లింగంపేట్ మండలం నల్లమడుగు తండా గ్రామానికి చెందిన కేతావత్ బన్మి, జమ్నిబాయిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లావణ్య శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బన్మికి కొన్ని సంవత్సరాల క్రితం జమ్నిబాయితో వివాహం జరిగింది. తర్వాత జమ్నిబాయితో విడాకులు తీసుకున్నాడు. మరికొన్ని సంవత్సరాల తర్వాత నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా గ్రామానికి చెందిన కేతావత్ సంగీతతో రెండో వివాహం జరిగింది. సంగీతకు పిల్లలు పుట్టడం లేదని మళ్లీ మొదటి భార్య జమ్నిబాయిని ఇంటికి తీసుకొచ్చాడు. మొదటి భార్య జమ్నిబాయి, భర్త బన్మి ఇద్దరు కలిసి సంగీతను పిల్లలు పుట్టడం లేదని శారీరకంగా, మానసింగా వేధించారు. ఎనిమిది నెలల క్రితం పుట్టింటి నుంచి రూ.5లక్షలు తీసుకురావాలని ఇంట్లో నుంచి గెంటేశారు. సంగీత ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



లింగంపేటలో స్థానిక నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్.

లింగంపేట/నస్రుల్లాబాద్/మాచారెడ్డి, ఏప్రిల్ 26: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నేడు నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. మండల కేంద్రంలో స్థానిక నాయకులతో ఆయన శనివారం సమావేశమై మాట్లాడారు. రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులను తరలిరావడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సభకు వెళ్లే ముందు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు తరలడానికి వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, లింగంపేట పట్టణ అధ్యక్షుడు పోకల సాయిరాం, నాయకులు ముదాం సాయిలు, నీరడి సంగమేశ్వర్, శ్రీనివాస్ నాయక్, బొల్లు శ్రీకాంత్, నెల్లూరి గంగారాం, గుండ బాలకిషన్, రవీందర్‌నాయక్, ద్యామని భూపతి, మర్కంటి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ నాయకుడు నర్సింహులుగౌడ్ కోరారు.

నస్రుల్లాబాద్‌లోని శ్రీరామాలయ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవిత, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో అఫ్రోజ్, సాయిలు, గంగారాం, లక్ష్మణ్, శంకర్, అంజయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



సోమార్‌పేటలో మాట్లాడుతున్న నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మాచారెడ్డి మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం అన్నారు. మండలంలోని సోమార్‌పేట గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశమై మాట్లాడారు. గ్రామాలకు కేటాయించిన బస్సుల్లో మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరాలని సూచించారు. బీఆర్ఎస్ యూత్ విభాగం మండలాధ్యక్షుడు లాస్కర్ నాయక్, సీనియర్ నాయకుడు భూక్య నర్సింహులు, రాంరెడ్డి, శంకర్‌నాయక్, సంతోష్‌నాయక్, దేవయ్య, అంబర్ సింగ్, రూప్‌సింగ్, దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ పండుగకు సర్వం సిద్ధం



బాన్సువాడలో బీఆర్ఎస్ జెండా దిమ్మెకు గులాబీ రంగు వేస్తున్న నాయకులు

బాన్సువాడ, ఏప్రిల్ 26 : చలో వరంగల్ కార్యక్రమానికి గులాబీ శ్రేణులు సర్వం సిద్ధం చేశారు. పల్లెలు, గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో గులాబీ జెండాలు ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు దిమ్మెలకు గులాబీ రంగులు అద్దారు. గల్లీలో మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గులాబీ జెండాలను ఆవిష్కరించేందుకు రంగం సిద్ధం చేశారు. గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు, లేని చోట్ల పార్టీ శ్రేణులు ఆయా గ్రామాలకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాలు ఆవిష్కరించేలా బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేశ్, మహేశ్, సాయిలు, శివసూరి, సంజీవ్ యాదవ్, గోపాల్ తదితరులు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని 19 వార్డుల్లో పర్యటించిన పార్టీ నాయకులు గులాబీ జెండాల దిమ్మెలకు గులాబీ రంగులు వేయించి సిద్ధం చేశారు.

**ఎల్కతుర్తికి ఏడు వేల మంది వెళ్లేలా ఏర్పాటు..**

బాన్సువాడ నియోజకవర్గం నుంచి సుమారు ఏడు వేల మందికి పైచిలుకు గులాబీ శ్రేణులు వరంగల్‌లోని ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించనున్న రజతోత్సవ సభకు వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ఉత్సాహంతో వరంగల్ సభకు స్వచ్ఛందంగా తరలివస్తున్నట్లు తెలిపారు. సుమారు 150కిపైగా వాహనాలను సిద్ధం చేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అధికారం మాత్రమే పోయిందని, ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల గుండెల్లో అభిమానం పోలేదన్నారు. రాబోయే రోజుల్లో వచ్చేది బీఆర్ఎస్ సర్కార్ అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజాంసాగర్, ఏప్రిల్ 26 : నిజాంసాగర్ మండలంలోని పలు గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మోహన్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్స్లూస్ సబ్ స్టేషన్ నుంచి 33 కేవీ నిజాంసాగర్ ఫీడర్ల లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. 33/11 కేవీ మల్లూర్ సబ్ స్టేషన్, 33/11కేవీ నర్సింగ్‌రావు పల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు మల్లూర్, మల్లూర్ తండా, వడ్డేపల్లి, వడ్డేపల్లి తండా, జక్కాపూర్, నర్సింగ్‌రావుపల్లి, మంగళూ ర్, వెల్గనూర్ గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## రామారెడ్డి ఎస్సైగా రాజారాం

రామారెడ్డి, ఏప్రిల్ 26 : రామారెడ్డి ఎస్సైగా రాజారాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి రామారెడ్డి స్టేషన్‌లో రిపోర్టు చేశారు. ఇక్కడ పని చేసిన నరేశ్ ఓ కేసు విషయంలో కాలయాపన చేయడంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే.

## పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 25 : మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రానికి విద్యార్థులు గంట ముందుగానే చేరుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఆరో తరగతికి, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు 7, 8, 9, 10 తరగతుల్లో ప్రవేశాలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. 6వ తరగతిలో 100 సీట్లకుగాను 168 దరఖాస్తులు వచ్చాయన్నారు. 7, 8, 9, 10వ తరగతిలోని ఖాళీలకు సంబంధించి 137 దరఖాస్తులు వచ్చాయని ఆయన వివరించారు.

## లబ్ధిదారుల స్థితిగతులపై విచారణ

లింగంపేట, ఏప్రిల్ 26 : లింగంపేట మండలంలోని కోమట్‌పల్లి, కన్నాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల స్థితిగతులపై ఎంపీడీవో నరేశ్ విచారణ చేపట్టారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారుల ఇంటి పరిస్థితి, ఆర్థిక స్థితి తదితర అంశాలపై విచారణ చేపట్టారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన వారు కచ్చితంగా నిర్మాణాలు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట ఆయా పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు**

బీబీపేట్, ఏప్రిల్ 26: ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిమిత్తం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన లబ్ధిదారులను గుర్తిస్తున్నట్లు ఎంపీవో అబ్బాగౌడ్ తెలి పారు. బీబీపేట మండలం తుజాల్‌పూర్‌లో ఎంపీవో అబ్బాగౌడ్ శనివారం పర్యటించి కమిటీ ఎంపిక చేసిన వారిని గుర్తిస్తున్నట్లు ఎంపీవో తెలిపారు.

## నేడు భూభారతిపై అవగాహన సదస్సు

నిజాంసాగర్, ఏప్రిల్ 26 : నిజాంసాగర్‌లోని తహసీల్ కార్యాలయం, మహ్మద్‌నగర్‌లోని రైతు వేదికలో భూభారతిపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్లు భిక్షపతి, సవాయిసింగ్ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

**రేపు బాన్సువాడలో..**

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 26 : బాన్సువాడ పట్టణంలోని లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణ మండపంలో ఈ నెల 28న భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వరప్రసాద్ శనివారం తెలిపారు. అవగాహన సదస్సులో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. చట్టం అమలు తీరుపై రైతులకు నివృత్తి చేయనున్నారని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# వైకుంఠధామంలో సౌకర్యాలు కరువు



బర్నింగ్ ప్లాంట్‌ఫాంలలో ఏపుగా పెరిగిన ఈత చెట్లు, పిచ్చిమొక్కలు



వైకుంఠధామం ఖాళీ స్థలంలో దహన సంస్కారాలు చేసిన దృశ్యం

- అస్తవ్యస్తంగా బుడ్మి వైకుంఠధామం
- బర్నింగ్ ప్లాట్‌ఫాంలో పెరిగిన చెట్లు
- ఖాళీ స్థలంలోనే దహన సంస్కారాలు

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 26 : వైకుంఠధామాల్లో సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బాన్సువాడ మండలంలోని బుడ్మి గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం గ్రామస్తులకు అందుబాటులో లేకుండాపోయింది. వైకుంఠధామంలో నిర్మించిన రెండు బర్నింగ్ ప్లాట్‌ఫాంలలో పిచ్చిమొక్కలు, ఈత చెట్లు పెరిగిపోయాయి. వైకుంఠధామం ఖాళీ స్థలంలో గ్రామస్తులు దహన సంస్కారాలు చేస్తున్నారు. నిర్వహణ లోపంతో రూ.12లక్షలతో నిర్మించిన వైకుంఠధామం ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. అధికారుల నిర్లక్ష్యం గ్రామస్తులకు శాపంగా మారింది. బర్నింగ్ ప్లాట్‌ఫాంలు నాసిరకంగా నిర్మించారు.

పిచ్చిమొక్కలు, చెట్లను తొలగించాలని గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆరోపించారు. వైకుంఠధామంలో విద్యుత్, నీటి సౌకర్యం సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకుంఠధామంలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో దహన సంస్కారాలు చేపట్టేందుకు నిర్మించిన రెండు బర్నింగ్ ప్లాట్‌ఫాంలు ఉపయోగంలోలేకుండా పోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వైకుంఠధామంలో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించి అంత్యక్రియలు నిర్వహించేలా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

## పురుగుల మందు తాగిన బాలుడు

లింగంపేట, ఏప్రిల్ 26 : లింగంపేట మండలంలోని నల్లమడుగు పెద్ద తండాకు చెందిన ఏడాదిన్నర వయస్సు ఉన్న ఉన్న శ్రీయాన్స్ శనివారం ఉదయం పురుగుల తాగినట్లు తండా వాసులు తెలిపారు. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీయాన్స్ తల్లిదండ్రులు రవీందర్, శానులు ఉపాధి హామీ పనులకు వెళ్లారు. పశువులకు గోమార్ తొలగించడానికి తెచ్చిన మందును ఆడుకుంటు వెళ్లి తాగాడు. దీంతో నురగులు కక్కుతున్న విషయాన్ని గుర్తించిన స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు వచ్చే సమయానికి స్థానికులు 108 అంబులెన్స్‌లో కామారెడ్డిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాబు పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వ దవాఖాన వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాబు పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

## లబ్ధిదారులకు చెక్కులు అందజేత

బాన్సువాడ, ఏప్రిల్ 26 : బీర్కూర్ మండలంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ బిల్లులను 48 మంది లబ్ధిదారులకు బాన్సువాడలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి ఆయన స్వగృహంలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్, మాజీ ఎంపీపీ రఘు, శశికాంత్, మాజీ ఎంపీటీసీ సందీప్, జావిద్, రాములు ఉన్నారు.



చెక్కులు అందజేస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి

## గొర్రెల మందపై కుక్కల దాడి

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 26 : ఎల్లారెడ్డి మండలంలోని మల్లాయపల్లి గ్రామంలో గొర్రెల మందపై శనివారం కుక్కలు దాడి చేసి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని కురుమ మహేందర్‌కు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి 20 గొర్రెలను గాయపరిచినట్లు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక నాయకుడు పశువైద్యాధికారి అర్చనకు సమాచారం అందించారు. కుక్కల దాడిలో గాయపడ్డ గొర్రెలకు చికిత్స అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎల్లారెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పరిశీలించినట్లు గ్రామస్తులు తెలిపారు.



గాయపడ్డ గొర్రెలకు చికిత్స చేస్తున్న వైద్యురాలు

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి



లింగారెడ్డిపేట్ మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రేమ్‌కుమార్

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 25: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ సూచించారు. మండలంలోని లింగారెడ్డిపేట్, వెల్లుట్ల, వెల్లుట్లపేట, అన్నాసాగర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించారు. లింగారెడ్డిపేట్ సొసైటీ వద్ద ఉన్న కొనుగోలు కేం ద్రంలో నీటి సౌకర్యం లేకపోవడాన్ని గమనించిన ఆయన వెంటనే తడికలు కట్టి తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించారు. కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని, లారీల్లో లోడ్ చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆయన రైతులతో మాట్లాడారు. ఆయనతో పాటు ఆయా గ్రామాలకు చెందిన సొసైటీ సిబ్బంది ఉన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Branch**: BANSWADA had agreed to accord Loan to **Kaparthi Venkatesham** S/o Kaparthi Krishnamurti, Age 57 Yrs, Occ:Business, R/o H.No.4-98, Tadkal Village Kangti Mandal, Sangareddy (Dist) by mortgage of the schedule referred property of **Kaparthi Narendhar S/o Venkatesham.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **3 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

That the RCC Roofed (G+2) house bearing No.4-98/A constructed in Open Plot No.21 comprised in Sy No.85/అ/4, admeasuring total plot area East West 36 Feets, North South (36) Feets, **Total Area 1296 Sq.Fts or 144 Sq.Yds or 120.55 Sq.Mtrs** out of which RCC Roofed Plinth area Ground Floor 914 Sq.Fts, First Floor 914 Sq.Fts, Second Floor 914 Sq.Fts situated at Tadkal, Gram Panchayat Tadkal, Mandal Kangti, Dist Sangareddy, Registration District Sanga Reddy, Sub Regn.Narayankhed

**Bounded as: North**:15 fts Wide Road, **South:** Plot No.29, **East:** Plot No.20, **West:** 25 fts wide Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

## విద్యుత్‌షాక్ గురైన వ్యక్తిని కాపాడిన పోలీసులు

రామారెడ్డి (గాంధారి), ఏప్రిల్ 26: విద్యుత్‌షాక్‌కు గురైన ఓ వ్యక్తిని సకాలంలో దవాఖానకు తరలించి ప్రాణాలు కాపాడారు గాంధారి పోలీసులు. స్థానిక ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండల కేంద్రంలోని సాయిలు టీ పాయింట్ వద్ద ఉన్న బోరు మోటరు వద్ద పర్మల్లా తండాకు చెందిన సక్రం అనే వ్యక్తి నీళ్లు తాగడానికి వెళ్లాడు. ఈ క్రమంలో అతడు విద్యుత్‌షాక్ తగిలి కిందపడిపోవడంతో స్థానికులు ఎస్సైకి సమాచారం అందించారు. ఎస్సై ఆదేశాల మేరకు బ్లూకోర్టులో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుళ్లు కిషన్ గౌడ్, సందీప్ అక్కడికి చేరుకొని క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నదని చెప్పారు. త్వరగా స్పందించి దవాఖానకు తరలించిన బ్లూకోర్టు కానిస్టేబుళ్లను సదాశివనగర్ సీఐ సంతోష్‌కుమార్ అభినందించారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా

బిచ్కుంద, ఏప్రిల్ 26 : ఇసుక లోడ్‌తో అతి వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ బిచ్కుంద-పెద్ద తక్కడపల్లి ప్రధాన రహదారిపై శనివారం బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండలంలోని హస్గుల్ గ్రామం నుంచి బిచ్కుంద మీదుగా పెద్ద తక్కడపల్లి గ్రామం వైపు ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ ఇరుకుల మైసమ్మ గుడి మలుపు వద్ద ట్రాక్టర్ స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బోల్తా పడింది. డ్రైవర్ ట్రాక్టర్‌పై నుంచి దూకడంతో ప్రమాదం తప్పింది.

## భూ భారతిపై అవగాహన ఉండాలి

బీబీపేట్, ఏప్రిల్ 26: భూ భారతి చట్టంపై అవగాహన ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. బీబీపేట, దోమకొండ మండల కేంద్రాల్లోని రైతువేదిక భవనాల్లో భూ భారతిపై శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంపై ప్రజలు, రైతులకు సదస్సు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండలాల ప్రత్యేకాధికారులు శ్రీనివాస్, జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, ఆయా మండల తహసీల్దార్లు సత్యనారాయణ, సంజయ్‌రావు, ఎంపీడీవోలు పూర్ణ చంద్రోదయకుమార్, ప్రవీణ్‌కుమార్, స్థానిక నాయకుడు రమేశ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలి**

బీబీపేట్(దోమకొండ), ఏప్రిల్ 26 : అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. దోమకొండలో శనివారం పర్యటించి షేక్ సల్మాబేగం ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి**

రైతులు తెచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. దోమకొండలోని కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు టార్పాలిన్లు అందజేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు, ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మాల్లికార్జున్, బాబు, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, సొసైటీ సీఈవో బాల్‌రెడ్డి, తహసీల్దార్ సంజయ్‌రావు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోస్ నాయకుల నివాళి

కామారెడ్డి, ఏప్రిల్ 26 : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు శనివారం టీఎన్జీవోస్ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు సాయిలు, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.







కామారెడ్డిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు, విద్యార్థులు